# పుత్రాదిచ్ఛేత్

వాడవల్లి చక్రపాణి



నవల పూర్తిచేసి భోజనానికి లేచాను. నాకోసం చూసిచూసి సావిత్రి బట్టలకి సబ్బు పెట్టడానికని బాత్రూంలోకి వెళ్ళి నట్టుంది, డైనింగ్ టేబిల్ ముందు కూర్చొంటూ కేక పెట్టాను

"జస్టే మినిట్, ప్లేట్సులోకి సర్దుతూ ఉండండి, వచ్చేస్తున్నా, అయిపో వచ్చింది" అంటూ హుకుం జారిచేసింది.

'భోజనానికి పిలవగా నేరాక పోవడం నాది తప్పేగదా! తప్పేదేముంది!' అను కొంటూ రెండు ప్లేట్లలోనూ అయిటమ్స్, అన్నం వడ్డించి, గ్లాసులోకి నీళ్ళు ఒంపి, నేతి గిన్నె వెచ్చచేయబోతుండగా వచ్చేసింది సావిత్రి.

"గుడ్‌బాయ్, అదీ అలా ఉండాలి మొగుడంటే" అని ఒక కాంప్లిమెంట్ పారేసింది నేను ఏడ్చిపోకుండా.

ఉపక్రమించాం.

"అవును, ఆదివారం పూటకూడా ఇంట్లో ఉండకుండా రవి ఎక్కడికిపోతున్నట్టు" అప్పుడే గుర్తొచ్చి, తినడం ఆపేసి అడిగాను.

"నేను ప్రశాంతంగా భోంచేయడం మీకిష్టం లేదా ఏం? ఎందుకిప్పుడు వాడి సంగతి గుర్తు చేస్తారు? మీరన్నా, మీ అబ్బాయన్నా నాకు ఒళ్ళుమంట వాడి పేరెత్తకండి ఈ కాస్సేపూను" అంది చికాగ్గా మొహం పెట్టి

"మొదట్నుంచీ అలవాటే కాబట్టి నేనేంటో మంటని తెలుసనుకో, వెర్రి వెధవ వాడేం చేశాడని, వాడిని కూడా నాతో జత కట్టేశావ్?" అన్నాను జోవియల్‌గా.

సావిత్రి మూడ్ రిలాక్స్ అవటానికి బదులు మరింత డిస్టర్బ్ అయ్యింది.

"రోజూ మొత్తుకుంటున్నా పట్టించుకోని మీకు వాడి గురించి ఇప్పుడు ఎందుకు కావాల్సి వచ్చిందండీ?" అన్నది ఎగ్గదీస్తూ

"అదేమిటోయ్! వాడు మన ఏకైక పుత్రుడు గనుక, మనం వాడికి ప్రత్యక్ష దైవాలమైన పేరెంట్సుమి గనుకా" అన్నాను అన్నంలో మరోసారి కర్రీ కలుపుకుంటూ.

"చాల్లెండి, కబుర్లకేం! చేతులు కాలాక ఆకులు పట్టుకొని ఏం ప్రయోజనం ఉండదు. నేను ముందే చెబుతున్నాను. వాడు నాచేయి దాటిపోయాడు -మీరు ఇప్పటికైనా కాస్తకల్పించుకొని. పక్కదార్లు పట్టి పాడైపోకుండా చూడండి." అన్నది సీరియస్‌గా. ఆమె కలుపుకొంటున్న కొత్తావకాయంత ఎర్రగా ఉంది అప్పుడామె ముఖం.

రవిని గురించి చాలా చాలా రిపోర్ట్సు వింటున్నానేను. సావిత్రికి వాడి గురించి తెలిసింది చాలా కొద్ది మాత్రమే-స్నేహితులతో షికార్లకీ, సినిమాలకీ తిరుగుతున్నాడనీను-

ఎదిగిన కొడుకుని స్నేహితునిగా మాత్రమే చూడాలంటారు. నేనుగా కల్పించుకొంటే గుట్టురట్టయి, నన్ను నిర్లక్ష్యంగా తీసి పారేసినా పారేయొచ్చునేమోనన్న భయం వల్ల నేను ఇప్పటి వరకూ రంగంలోకి దిగలేదు. ఇప్పుడిక రంగప్రవేశంచేసి, అట్లోముక్కో తేల్చేయక తప్పేట్టులేదు

"డోన్ట్ వర్రీ డియర్! వాడిని నేను మందలించి దార్లో పెడతాలే" అన్నాను సావిత్రిని సముదాయిస్తూ.

"ఏమో. ఏం పెడతారో-చెడు స్నేహా

లతో బొత్తిగా చెడిపోతున్నాడు" అన్నది నిస్పృహగా నిట్టూరుస్తూ.

o o o

మధ్యాహ్నం మెలకువ వచ్చేసరికి మూడు గంటలయ్యింది. రవి బట్టలేసుకుని బయల్దేరబోతున్నాడు ఇప్పుడు వదిలేస్తే మళ్ళీ వాడు నాకు దొరకడు. లైబ్రరీ నుంచి రోజూ రాత్రిళ్ళు నేను వచ్చేసరికి వాడు పడుకొని ఉంటాడు. ఉదయం నేను లేచేసరికి వాడు కాలేజీకి వెళ్ళిపోతాడు. సాయంత్రం వాడికి గేమ్స్, నాకు ఈవెనింగ్ వాక్. అయినా ఎన్నాళ్ళని ఉపేక్షించడం?

"రవీ!" అన్నాను.

"గుడాఫ్టర్నూన్ డాడీ! లేచారా? అమ్మను కాఫీ తెమ్మంటాను" అన్నాడు నా గది గుమ్మం ముందుకు వచ్చి.

"వద్దులే గానీ, ఓ సిగరెట్ ఉంటే యిలా పడెయ్యి" అన్నాను సీరియస్‌గా వాడి ముఖంలోకిచూస్తూ.

కొద్దిపాటి ఆశ్చర్యంతో నా మొహంలోకి చూశాడు ఒక్క క్షణం. నెమ్మదిగా వెనక్కి తిరుగుతూ మెల్లిగా అన్నాడు-

"సారీ డాడీ! అలవాటులేని పని, వద్దులెండి మీసాలు కాల్తాయి".

అదిరిపడ్డాను, అనుకోని ఆ సమాధానానికి-తేరుకోవడానికి రెండు నిముషాలు పట్టింది.

బాత్రూంకిపోయి, మొహం కడుక్కొని వచ్చేసరికి బాట్ చేత్తో పట్టుకొని బయటి గుమ్మంలో నిలబడి ఉన్నాడు రవి.

సావిత్రి కాఫీ పట్టుకు వచ్చింది.


"నువ్వు అవతలే ఉండు. వాణ్ని ఒక్కసారి ఇలా పంపించు" అన్నాను కప్పు అందుకొని డ్రైసింగ్ టేబిల్ ముందు కూర్చుంటూ. రవి వచ్చాడు.

"ఐ వాంటు టెల్‌యూ సంథింగ్. కెన్ యూ స్పేర్‌ని ఎ ఫ్యూ మినిట్స్?" అన్నాను కాఫీ సిప్ చేస్తూ.

ఎదురుగా కుర్చీలో తలవంచుకొని కూర్చున్నాడు.

గబగబా కాఫీ త్రాగేసి కప్పు పక్కన పెట్టాను,

"చూ్రవీ! నేను యూనివర్శిటీలో ఎమ్మే పాసయ్యి, రిసెర్చి కూడా చేసి, ఇక్కడ కాలేజీలో లెక్చరరుగా చేరాను. అమ్మ కూడా ఎమ్మే పాసయ్యింది. ఉద్యోగం వద్దంది, పోనిమ్మన్నాను. కనుక, మాకు చదువుల గురించి తెలీదని నువ్వు అనుకోడానికి ఆస్కారంలేదు. రిగార్డింగ్ అదర్ థింగ్స్ - చదువుకొనే రోజుల్లో నేనూ చాలా జాలీగా ఉండేవాణ్ని. అమ్మాయిల్తో సోషల్‌గా ఉండేవాణ్ని. మాస్టర్లకి పేర్లు పెట్టి ఏడిపిస్తూండేవాణ్ని. గేమ్సులోను, స్పోర్ట్సులోను ఎంతో ఇంటరెస్ట్ ఉండేది. అమ్మ కూడా 'డిటో'యే. బైదిబై నీకు తెలియని విషయమేం కాదనుకో, మాది లవ్ మారేజీ! మా నాన్న నికాదని ఇంటర్కాస్టయినా అమ్మని నేను పెళ్ళి చేసుకొన్నాను. బట్ విఫ్ నెవర్ ఫీల్ సారీ. ప్రతి పనీ చాలా ఆలోచించి చేసేవాళ్ళం. చదువుకొనే రోజుల్లో అల్లరీ చేశాం, సినిమాలు,షికార్లంటూ తిరిగాం, బట్ వియ్‌డిడ్ నెవర్ నెగ్లెక్ట్ అవర్ స్టడీస్-అయామ్‌యే గోల్డు మెడలిస్ట్ ఆఫ్ ది యూనివర్శిటీ ఇన్ మై బి. ఏ. అండ్ ఎం.ఎ ఆల్సో! అమ్మ....పీ వజ




ఫస్ట్‌క్లాస్ స్టూడెంట్-ఎమ్మేలో యూనివర్సిటీ ఫస్ట్ కొంచెంలో తప్పిపోయింది."
రవి అసహనంగా నాకేసి చూసినట్లనిపించింది. ఎందుకు వీడికి క్లాస్! వదిలేద్దామా! అనుకొన్నాను. కానీ చెప్ప దలుచుకొన్నది పూర్తిగా చెప్పకుండా ఎలా వదలడం?

"ఏమిటిప్పుడివంతా అని నీకాస్త బోర్ గానే ఉండొచ్చు. కానీ నేను చెప్పదల్చుకొన్నది కాస్త చెప్పేయనియ్. నీ ఇష్టం వచ్చినట్లు నువ్వందువుగాని ఆ తర్వాత. అసలిదంతా ఎందుకు చెబుతున్నానంటే కొత్తగా పెళ్ళయిన కొడుకు ముసలి తల్లిదండ్రుల్ని చూసి, సెక్సంటే వీళ్ళ మోహం వీళ్ళకేం తెల్సు అనుకొంటార్ట. కాని సింపుల్ కామన్ సెన్స్ పాయింట్, వాడికా క్షణంలో గుర్తుండదంతే. నువ్వు వయస్సులో ఉన్నావ్, చదువుకొంటున్నావ్ - ఖుషీగా, హుషారుగా లైఫ్ ఎంజాయ్ చెయ్యాలని ఉంటుంది. అర్థం చేసుకోగల్ను మాత్రం. కానీ వియ్ షుడ్నాట్ ఎంజాయ్ లైఫ్ ఎటిట్స్ కాస్ట్-భవిష్యత్తును పణంగాపెట్టి జీవితాన్ని అనుభవించాలనుకోకూడదు. నీకు చదువుకోవాలని లేదూ, మానెయ్, మరేం ఫర్వాలేదు చదువుకోపోతే కొంపలంటుకుపోవు. నువ్వు కోరిన అమ్మాయిని తీసుకువచ్చి తక్షణం వివాహం జరిపిస్తా. సిగరెట్స్, వైన్, సినీమాస్-వీటిలో ఆనందం ఉందనుకొంటున్నావా, ఆల్ రైట్, హావ్ దెమ్ ఫ్రీలీ. కానీ ఒక్కటి నిశ్చయంగా చెప్పు-ప్రతిజీవితానికి ఒక గమ్యమంటూ ఉండాలి. నీ జీవితానికి గమ్యం ఏమిటని నువ్వు అనుకొంటున్నావ్?"

ఆపాను. సమాధానంకోసం ఆత్రుతతో చూడ్డంలో రెండు క్షణాలు బరువుగా దొర్లాయి.

"డాడీ!" అన్నాడు ప్రారంభిస్తున్నట్లు- "నన్నో స్నేహితుడుగా భావించుకో

ని మనసులో ఉన్నది ఉన్నట్లు ఫ్రీగా, ఫ్రాంక్‌గా చెప్పేయ్ నేనేం అనుకోను" అన్నాను ప్రోత్సహిస్తూ.

"ఎప్పుడో అప్పుడు మీరిలా అడుగుతారనీ, నేను మీకు సమాధానం చెప్పవలసి వస్తుందనీ తెలుసు డాడీ నాకు. అందుకే మీరడిగిందానికి సమాధానం నేను ఆలోచించుకోనక్కర్లేదు. ఇటీస్ ఎవ్రిడే విత్‌మీ. మీకు చదువు గురించి తెలీదని నేను అనుకోడంలేదు. అలాగే జీవితం గురించీ మీకు చక్కని అవగాహన ఉందని నాకు తెలుసు ఇన్స్పైట్ ఆఫ్ ఇట్, మీ తరంవేరు, మా తరంవేరు, మీకాలం వేరు, మా కాలం వేరు. చదువులకీ, జీవితాలకీ మీకాలంలోను, మా కాలంలోను ఒక్కటే విధమైన విలువలున్నాయని మీరనుకొంటూంటే, యూ ఆర్ టోటల్లీ రాంగ్ ఫాదర్-పి. హెచ్. డి. కాంగానే మీ కాలేజీవాళ్ళు మిమ్మల్ని పిల్చి మరీ ఉద్యోగం ఇచ్చారు. దేశంలో ఏ ఒక్క చోటనన్నా ఇప్పుడలా ఇస్తున్నారేమో చూడండి. మీ కాలేజీలోనే మొన్న మొన్న మీ కళ్ళముందు జాయినయిన వాళ్ళందరూ ఎలా ఉద్యోగాలు సంపాదించుకొన్నారో మీకు తెలీదా డాడీ? కులానికీ, డబ్బుకీ ఉన్న విలువలముందు డిగ్రీకున్న విలువ ఎంతండీ ఇప్పుడు? నా సంగతి మీకు తెలియదా డాడీ? ఇంటర్మీడియట్ ఎలా చదివాను? ఐ వాంటెడ్ టు బికమ్ ఎ డాక్టర్—బట్, కుడ్‌నాట్ సక్సీడ్. గతిలేక చివరికి బియస్సీలో చేరాల్సి వచ్చింది. ఈ బియస్సీలో సైన్టిఫిక్ కాదు. నైన్టీ పర్సెంట్ తెచ్చుకొంటాను. కెన్యూ ఎస్యూర్ మి ఎ సీట్ ఇన్ ఎమ్మెస్సీ? కాలక్షేపానికి తప్ప ఈ చదువుకిప్పుడున్న విలు


రు. 85,000 విలువగల బహుమతులు గెలవండి!

| | | |
|---|---|---|
| 22 | 27 | 20 |
| 21 | 23 | 25 |
| 26 | 19 | 24 |

(మాదిరి మొత్తం : 69)

ఎంట్రీ ఫీ లేదు. మొదట చేరిన 10 ఎంట్రీలకి ఉచితంగా 'ఎ టీ' లభిస్తుంది.

బహుమతులు : ఓ. పి. ఉదా టేప్ రికార్డర్.

కన్సొలేషన్ బహుమతులు : జెనివా టూ ఇన్ వన్ మోడల్ ట్రాన్సిస్టర్ 310 రు. విలువైంది 170/- లకే లభిస్తుంది వ్యాపార అభివృద్ధి పథకంపై 9 ఖాళీ గళ్ళను పై విధంగా కాగితంపై దిద్ది గీసి 18 నుంచీ 26 దాకా అంకెలను ఉపయోగిస్తూ ఎటు కూడినా మొత్తం 66 రావాలి. ఒక అంకె ఒకసారే ఉపయోగించాలి. 20 రోజుల్లో ఎంట్రీలు చేరాలి

OLYMPIC TRADERS (M. J. H)
P. O. 9425 Delhi-110051

వేమిటి డాడీ?
ఇంక నా హాబిట్స్ సంగతి సిగరెట్‌తో సహా అన్నీ మానేస్తాను. నన్ను ఒక్కడు చేరనివ్వడు-ఆఖరికి ఏ ఆడ పిల్లా కనీసం కన్నెత్తయినా నా ముఖం చూడదు మీ మాటవిని పెళ్ళి గనుక చేసుకొంటే పెళ్ళాంకూడా నన్నో అసమర్థుడి క్రింద జమకడుతుంది.

అమ్మాయిల్తో నా సంబంధం గురించి కూడా మీరు వర్రీ అవుతున్నట్లుంది- ఒక్క-మాట-నేను కొందరమ్మాయిల్తో సోషల్‌గా ఉంటున్నాను. కొందర్ని ఏడిపిస్తున్నాను నిజమే-అలా తిరిగే బదులు నచ్చిన ఒకమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకోవచ్చునుగదాని మీ బాధ. అమ్మా మీరు పాతకాలపు మనుషులు గనుక ప్రేమించుకొన్నారు. బుద్ధిగా పెళ్ళి చేసుకున్నారు. ఇప్పుడసలు ప్రేమంటే అర్థం ఎవరికి తెల్సు డాడీ? ఇప్పుడు ప్రేమ సినిమాల్లోను నవలల్లోను తప్ప లోకంలో ఎక్కడా లేదని బహుశా మీకు తెలిసి ఉండకపోవచ్చు. "లవ్" అనే మాటకి ఇప్పటి అర్థం "లస్ట్" ఓన్లీ!


ఓ సారి పిక్నిక్‌లో శ్యామల అనే నా క్లాస్‌మేట్ ఏమందో తెలుసా డాడీ? నేన్నిన్ను ప్రేమిస్తున్నాను శ్యామలా అన్నానో లేదో ఏడిశావ్‌లే వెర్రి మొహమా, అవసరం గడిచేవరకూ అందరూ అనేమాటే ఇది-దా అలా అవతలకి పోదాం పద"-స్టన్నయ్యాన్నేను. ఆ తర్వాత, "నీ కిప్పుడేమన్నా అయితేనో...?" అన్నాను అమాయకంగా. ఫక్కున నవ్వి "నాకేం అవ్వదులే నువ్వేం బెంగపెట్టుకోకు" అంది వాళ్ళ


ఆపరేషను, ఇతర వైద్య చికిత్సలతో నిరాశచెందిన మీకు బేబీ/ బాబు కావాలా/
సోదర, సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవంతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు.. స్త్రీ, పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు
వివరములు ఉచితం పోస్టుద్వారా చికిత్స గలదు



* ఈ మాసములో స్వయముగా సంప్రదించుటకు
తెనాలి :- గురువారం-ఆదివారం | మధ్యాహ్నం గం 12-00 నుండి
విజయవాడ :- మంగళ, బుధ, శనివారములు | సాయంత్రం గం 5-00 వరకు

శ్రీ నాగార్జున మూలికా కుటీరం
రైల్వే స్టేషన్ వద్ద.. రామాలయం వీధి, తెనాలి - 522 202..
2వ లైను.. కేదారేశ్వర పేట.. విజయవాడ - 520 003..




క్కయ్య చదువుకొనే రోజుల్లో ఇలా తిరిగి మూడుసార్లు ఎబార్షన్ చేయించుకొని, తర్వాత పెళ్ళి చేసుకొని, మహా పతివ్రతలా సంసారం చేసుకొంటోంది. కనుక డాడీ, ప్రేమ అంటే తెలుగులో ఇప్పటి అర్థం అవసరం గడుపుకోవడం అనే. పెళ్ళనేది ఆడా మగా ఇద్దరూ కలిసి ఉండటానికి చేసుకొనే ఒప్పందం. సంసారం అంటే రాజీపడి ఇద్దరూ కలిసి ఉండటం—దట్సాల్—ఇప్పట్నుంచే అలాంటి రాజీ బ్రతుకు నేను కోరుకోవడం లేదు డాడీ.

ఇంక జీవితానికి నా ధ్యేయమేమిటని గదూ, మీరడిగారు. అయామ్ నౌ ట్వెంటీ యియర్స్ ఓల్డ్. ఇంకో అయిదేళ్ళ వరకూ చదువు పేరుతో కులాసాగా ఉండటానికి నాకు సంఘంలో లైసెన్సు ఉన్నట్టే లెక్క. కనుక ఈ అయిదేళ్ళూ లెట్‌మి ఎంజాయ్. ఆ తర్వాత ఇలాంటి ఫ్రీ లైఫ్ రమ్మన్నా రాదు గదా! ఇంకపోతే, చదివినా చదవకపోయినా నాకున్న తెలివితేటలతో బియస్సీ పూర్తి చేసుకోగలనన్న ధైర్యం నాకుంది. పూర్తి చేసుకొంటాను. ఏ తల మాసినవాడన్నా ఎమ్మెస్సీలో సీటిస్తేడా చదువుతాను, లేదా ఎమ్మేగాని, లాగాని చదువుతాను. చదువు పూర్తయ్యేలోగా గాని, పూర్తయి ఏజ్ బారయ్యేలోగా గాని ఉద్యోగం వస్తుందా వస్తుంది, లేదూ, నోరుంది, తెలివుంది. ట్యుటోరియల్ కాలేజీ పెట్టుకునో, ట్యూషన్సు చెప్పుకునో, లా అయితే న్యాయాన్ని అమ్ముకునో బ్రతకలేకపోను. ఇవ్వేవీ కలిసిరావూ, కాస్తో కూస్తో మీరిస్తారు. ఆ వచ్చే ఆవిడ తెచ్చేదేదో తేకమానదు. ఏ కష్టంలేకుండా ఆ మొత్తాన్ని బ్యాంక్‌లో వేసుకొంటే వచ్చే వడ్డీతో నా బ్రతుకు, దాని బ్రతుకు వెళ్ళిపోతుంది. నా సంగతి నేను చూసుకుంటున్నట్టే, పుడితే, నా పిల్లలు వాళ్ళ సంగతి వాళ్ళు చూసుకుంటారు ఇదీ నా లైఫ్ స్కీమ్. ఇందులో మీరు కరెక్టు చేసేందుకుగాని, ఆల్టర్నేటివ్ సజెస్ట్ చేసేందుకుగాని ఏమీ లేదనే అనుకొంటున్నాను. లోకాన్ని గమనించండి, అమ్మా మీరూ ఆలోచించండి నే చెప్పింది తప్పయితే, బెటర్ ఆల్టర్నే




టివ్ ఉందనిపిస్తే చెప్పండి, నాకు నచ్చితే తప్పకుండా ట్రయ్ చేస్తాను" గుక్క తిప్పుకోకుండా, ఏకబిగిని ముగించాడు రవి.

పాతికేళ్ళుగా లెక్చర్స్ యివ్వడమేగాని, వినడం అలవాటు తప్పిపోయిన నాకు వాడలా ఎదురుక్లాసు పెట్టేసరికి తల తిరిగిపోయింది. తమాయించుకొన్నాను.

"వెల్ మై బోయ్, నువ్వీ కాలపు కుర్రాడివి. నీ పరిస్థితులు, బయటి వాతావరణం నీకు నాకంటె బాగానే తెలుసు. నువ్వు చెప్పిందానిలో తప్పేమీ లేదు— కాని ఒక్క సంగతి, పాతికేళ్ళుగా ఈ ఊళ్ళో ఉంటూ మంచివాడిగా కాస్త పేరు తెచ్చుకున్నాను ఆదర్శప్రాయంగా ఉండటం, ఉండమని చెప్పడం నా వృత్తి ధర్మం ఇంట గెలిచి రచ్చ గెలమంటారు నీదృష్టిలో నువ్వు పాడయిపోతున్నట్లు కాదనుకో, కాని నువ్విలా 'కేర్‌ఫ్రీ'గా తిరిగితే నేను పదిమందిలో తలెత్తుకుని తిరగడం ఎలా?"

గలగలా నవ్వేశాడు రవి.

"హా ఇన్నోసెంట్ యూ ఆర్ మైడాడీ! మీతాతయ్య వాళ్ళ నాన్న నెదిరించి థర్డ్

షాం చదువుకొన్నాట్ట. వాళ్ళ నాన్న సంబంధం తీసుకొచ్చి చేసుకోరా అంటే పిల్లని ముందుగా చూస్తేనేగాని చేసుకోనని పట్టుపట్టాట-అప్పుడు వాళ్ళనాన్న తన పరువు, ప్రతిష్ఠా గంగపాలయినట్టు గొల్లుమన్నాట్ట. మా తాతయ్యా బి. ఏ. పాసయి వాళ్ళ నాన్న వద్దంటున్నా వినకుండా ఉద్యోగంలో చేరినప్పుడు వాళ్ళ నాన్న అలాగే పరువూ ప్రతిష్టలంటూ ఘోష పెట్టాటట్ట మీరూ అమ్మా ప్రేమించుకొని సోషల్ మారేజ్ చేసుకొంటూంటే మీనాన్న అలాగే కొంపలంటుకుపోయినట్టుగోలచేశాడని మీరేచెబుతూ ఉంటారు. కాని వాళ్ళ పరువు ప్రతిష్ఠ లెక్కడికి పోయాయి డాడీ? ఎక్కడికీ పోలేదు. పోనీ పోయాయనుకొందాం, పోతున్నాయని కొడుకులు చేయదల్చుకొన్నది చేయక మానారా? జనరేషన్ టు జనరేషన్ ఈ విధమైన 'గాప్' ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది ఫాదర్, దటీజ్ బట్ నాచురల్. నన్ను మీరు క్షమిస్తే ఒక్క విషయంచెబుతాను మీ ఆదర్శాలు మీకాలంవి, దే ఆర్ నౌ ఔట్డేటెడ్. నేనిప్పుడు చెడిపోతున్నానని ఎవరనుకొంటారు నా ఫ్రెండ్స్‌నిగాని, నాలాంటి కుర్రాళ్ళనిగాని అనమనండి! దె నెవర్ సే సో. వియ్ ఆర్ విత్ ద టైమ్స్. మీలాంటి పాతకాలపు వాళ్ళ దృష్టిలో మాత్రమే మేం పాడయిపోతున్నట్టు లెక్క. ఇప్పటి కుర్రాళ్ళకి "బుద్ధిగా చదువుకోవాలి, ఉద్యోగం చేసుకోవాలి, అమ్మాయిల్ని చెల్లెళ్ళుగా చూసుకోవాలి" అని చెబుతాననుకోండి, అవన్నీ చాలా మంచి విషయాలే కాని వాటి కిప్పుడు విలువలేదు. కనుక అవన్నీ చెల్లనినాణాలవంటివి. ఆలోచించండి మీకే తెలుస్తుంది"

బోధి వృక్షం క్రింద గౌతముడి అవస్థ వంటి అవస్థనాదప్పుడు. వాడొక కుర్రాడనీ, సాక్షాత్తు నా కొడుకనీ అనిపించనే లేదు నాకా సమయంలో-వో మహానటుడు స్టేజిమీద తన పాత్రని అతి సహజంగా పోషిస్తున్నట్లు అనిపించింది వాణ్ణిచూస్తుంటే. తనెవరో తనకు తెలిసి అగడాలుచేసిన చిలిపి కృష్ణుడికీ, పరిస్థితులు అవగాహనతో పడిపోన్నానని తెలిసే, ఇలా ప్రవర్తిస్తున్న ఈ వికీ ఏమిటి తేడా ? ఏమో, అసలిది తన పతనమనే అనుకోవాలా?

"అన్నీ తెలిసిన వాడివి నీకు నేనేం చెప్పలేను ఎలా నీకు బావుటుందనితోస్తే అలానే చెయ్యి" అన్నాను కుర్చీలోంచి లేవబోతూ.

"నామీద మీకా మాత్రం గౌరవం ఉన్నందుకు చాలా థాంక్స్ డాడీ. నా మాటలు మీకు బాధ కలిగిస్తే, ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మి. నాకు టయిమయ్యింది వస్తాను" అంటూ ఎగిరిపోయాడు వీధిలోకి.

కళ్ళు బైర్లు కమ్మినట్లయింది.

అంతా చీకటి - చీకటి-

లేచినిలబడి గోడను తడుముతున్నాను "ఏమిటి వెతుకుతున్నారు?" సావిత్రి రుద్ధ కంఠం.

"స్విచ్ ఎక్కడాని?"

సమాధానంలేదు.చెయ్యిపట్టుకొనినడిపించుకొంటూ మాత్రం వెళ్ళింది నన్ను. ●

